

# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 04-05-2025 పేజీలు : 10


## ఇంటర్ అడ్మిషన్లకు 5 నుంచి దరఖాస్తులు

చెన్నారావుపేట మే03( ప్రజా జ్యోతి)




చెన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేశారు ఈనెల 5 నుంచి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ జ్యోతి తెలిపారు దరఖాస్తులను ఈనెల ఐదు నుంచి 20వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించనున్నారు 22 నుంచి కళాశాల వారిగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ప్రకటిస్తారు ఈనెల 26వ తేదీన సెలక్షన్ లిస్ట్ ను ప్రకటించనున్నారు సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఈనెల 27 నుంచి 31 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు జూన్ 2 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు



## దేవాదుల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో

# పూర్తి చేస్తాం

రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

5 లో..

హనుమకొండ ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి:

దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.



## ఉపాధి హామీ కూలీలకు

# దిక్కు ఎవరు...

- తూతూ మంత్రంగా సౌకర్యాలు
- అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్లు
- జాడ లేని సంబంధ అధికారులు పర్యవేక్షణ కరువు

భీమదేవరపల్లి: మే 03 ప్రజా జ్యోతి:

ఉపాధి కూలీలకు తూతూ మంత్రంగా సౌకర్యాలు కల్పిస్తూ అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్లు, త్రాగునీటి సౌకర్యం ఉండడం లేదని పలు గ్రామాల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోనీ ముస్తఫాపూర్ తదితర గ్రామాలలో ఉపాధి హామీ కూలీల కష్టం వర్ణనాతీతంగా మారింది. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

వివరాలు 2లో...



కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు

# కార్యకర్తలే

పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు

ప్రతి కార్యకర్తకు న్యాయం.. ఎమ్మెల్యే నాగరాజు

6 లో..

ఏజెన్సీ మండలాలకు అంతరాయం లేకుండా

## విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం



4

నూతన విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన చేసిన మంత్రి దనసరి అనసూయ(సీతక్క)

# పదవ తరగతి విద్యార్థులకు సన్మానం

**మరిపెడ,ఏప్రిల్03(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం వీరారం గ్రామం జిల్లా పరిషత్ వీరారం పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అధిక మార్కులుసాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ,వీరారం పాఠశాల ఈ సంవత్సరం 100శాతం ఫలితాలు సాధించింది అని,ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సుశిక్షితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని అన్నారు. నాణ్యమైన భోజనం ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక మార్కులు సాధించిన శ్రీకాంత్మరియునవీన్విద్యార్థులనుఅభినందించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు వి.వెంకట్,పీ.అనిల్ కుమార్,యూ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మరిపెడ,మే03(ప్రజాజ్యోతి)**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో టౌన్ వన్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతులు చేపట్టుతున్నందున నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మరిపెడ విద్యుత్ శాఖ ఏఈ పావని తెలిపారు. సీతారాంపురం,హౌసింగ్ బోర్డు,మార్కెట్ రోడ్డు,లోక్య తండా, గురుకుల పాఠశాల పరిధి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆమె కోరారు.



# ప్రజా సమస్యల గొంతుకే పత్రికలు

**కామిడి సతీష్ రెడ్డి.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి:**ప్రతి సంవత్సరం మే 3 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పత్రికా దినోత్సవం(వరల్డ్ ప్రెస్ డే) జరుపుకుంటారని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. పత్రిక స్వేచ్ఛ దినం సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు ఈ రోజున నివాళిలు అర్పించడం జరుగుతుందని, వారు కొన్ని సమయాల్లో తమ ప్రాణాలు సైతం పోతాయని తెలిసి కూడా నిజాయితీతో వార్తలు రాస్తారు .అయితే చాలా మంది ప్రపంచంలోని వివిధ మూలల నుండి వార్తలను ప్రజల ముందుకి తీసుకురావడానికి కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. 2025 ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోత్సవం యొక్క ఇతివృత్తం "ధైర్యవంతమైన కొత్త ప్రపంచంలో నివేదించడం – పత్రికా స్వేచ్ఛ మరియు మీడియాపై కృత్రిమ మేధస్సు ప్రభావం". ఈ థీమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు జర్నలిజం, మీడియా కార్యకలాపాలు మరియు పత్రికా స్వేచ్ఛను ఎలా పునర్నిర్మిస్తున్నాయో హైలైట్ చేస్తుందని జర్నలిజం యొక్క భద్రత, స్వాతంత్ర్యానికి ముప్పు వరకు కృత్రిమ మేధ ద్వారా ఎదురయ్యే అవకాశాలు మరియు నష్టాలపై దృష్టి పెడుతుంది. కృత్రిమ మేధ వల్ల ఉపయోగం ఉన్నప్పటికీ, ఫేక్ న్యూస్ కూడా వీటి ద్వారా వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ సమస్యల పట్ల ప్రజల్లో చైతన్యం పెంచడానికి పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పత్రికలు కీలక పాత్ర పోషించాయని ఇప్పుడు ఆ పాత్రను పత్రికలతో పాటు సోషల్ మీడియా కూడా పోషిస్తుందని పత్రికా స్వేచ్ఛకు అనేక దేశాలలో ముప్పువచ్చిన తరుణంలో 1997లో ఈ అవార్డును ఏర్పాటు చేశారు. కరోనా కాలంలో పత్రిక రంగం బాగా దెబ్బతింది. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే పత్రికలు స్వతంత్రంగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



# ఎర్రబెల్లి హయాంలో అభివృద్ధి శూన్యం

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**



**తొర్రూరు, మే 3 ( ప్రజా జ్యోతి ):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాయంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కలిసి సోమశేఖర్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పట్టణంలోని ఖమ్మం వరంగల్ హైవే రోడ్డుపై డివైడర్ ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీ భవనం, జూనియర్ సివిల్ కోర్టు, బాలికల గురుకుల పాఠశాల భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉండి తొర్రూరు పట్టణంలో ఏ ఒక్క ప్రభుత్వ భవనాలను నిర్మించలేదని, అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే చేసి వదిలేసారని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో నిధులు కేటాయించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గంజి విజయంపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,గుండాల నర్సయ్య, ధరావత్సోమన్న,దొంగరి శంకర్,ఆలువాల సోమయ్య,ముద్దసాని సురేష్, బసనబోయిన రాజేష్, బసనబోయిన మహేష్,చిదిరాల రవి, ధరావత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్నీల్యాండ్ హై స్కూల్లో ఘనంగా అభినందన సభ

**దామెర, మే 03 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని 'డిస్నీల్యాండ్' ఉన్నత పాఠశాల పదవ తరగతి అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థులు తుత్తురు హర్షిని 569, బానోతు శ్రీమన్ 569, మద్దూరి శ్రీశాంత్ 560 మార్కులతో పాటు.. 47 మంది 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు డి.మల్లయ్య, డి. సదయ్య, బి.లక్ష్మీ నివాసం, డైరెక్టర్లు బి .శోభారాణి, డి రాకేష్ భాను మరియు డి. దినేష్ చందర్ పుష్పగుచ్ఛములు ఇచ్చి అభినందించారు. అనంతరం సమావేశంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇంకా బాగా కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అందుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని.. అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకొని గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు దిక్కు ఎవరు

**- తూతూ మంత్రంగా సౌకర్యాలు -అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్లు**

**-జాడ లేని సంబంధ అధికారులు పర్యవేక్షణ కరువు**

**భీమదేవరపల్లి: మే 03 ప్రజా జ్యోతి:** ఉపాధి కూలీలకు తూతూ మంత్రంగా సౌకర్యాలు కల్పిస్తూ అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్లు, త్రాగునీటి సౌకర్యం ఉండడం లేదని పలు గ్రామాల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోనీ ముస్తఫాపూర్ తదితర గ్రామాలలో ఉపాధి హామీ కూలీల కష్టం వర్ణనాతీతంగా మారింది. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. సుమారుగా ఒక గ్రామంలో ఒకరోజు 10 నుండి 20 గ్రూపులు పనిచేస్తున్న సమయంలో త్రాగునీరు ఒకటి రెండు క్యాన్లు తీసుకొచ్చి తూతూ మంత్రంగా సౌకర్యాలు చేస్తున్న వైనం చోటుచేసుకుంది. .కనీసం టెంట్లు కూడా అందుబాటులో ఉండడం లేదు. దాహం తీర్చుకు నేందుకు మంచి నీటి వసతి కూడా కల్పించకపోవడం పై ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనం. మహాత్మ గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు లో అక్రమాలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాంకేతికతను రూపొందించింది. అంతేకాక ఇటీవలే కూలీ రేట్లను కూడా ప్రభుత్వం పెంచింది. ఇంత వరకు బాగానే ఉన్నా, కూలీల బాగోగులపై పట్టించుకోకుండా పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో కూలీలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉదయం ఎనిమిది గంటలకే భానుడు భగభగమనడంతో కూలీలు తమ వెంట తెచ్చుకున్న లీటర్ వాటర్ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా నీరసించి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రతి పది మంది సభ్యుల గ్రూపునకు ఒక టెంటు, గడ్డ పారలు, పారలు, ఇతర సామాగ్రి అందించాల్సి ఉండగా ఇవేమీ కనిపించడం లేదు. కూలీలు పనికి సంబంధించిన పనిముట్లను కూలి సొంతంగా తెచ్చుకొని పనిచేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఆ ఉపాధి కూలీలకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. ఉపాధి కూలీల వేతనాలు సుమారుగా మూడు నుంచి ఐదు వారాలు వేతనాలు అందలేదని వారు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు ఏర్పాట్లు చేసి అధికారుల పర్యవేక్షణలో ఉపాధి పనులు జరగాలని, సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని కోరుకుంటున్నారు.



# నేడు పులుకుర్తిలో ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం

- 6వ మహాయజ్ఞం కు ఏర్పాట్లు - భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానం - హాజరు కానున్న ప్రముఖులు

దామెర, మే 03 (ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో నేడు 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు శ్రీ బాల మానస మహా విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. శ్రీ గణపతి సహస్ర మోదక వాసవి కన్యకా పరమేశ్వరి మహాలక్ష్మి సహిత ధన్వంతరి సహిత హనుమాన్ 6వ మహాయజ్ఞం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పులుకుర్తి గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "శ్రీ బాల మానస మహా విద్యాపీఠం - పులుకుర్తి" వారి ఆధ్వర్యంలో ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు. 3వ తేదీ శనివారం ప్రాతః కాల మండప పూజలు అనంతరం లక్ష్మీనారాయణ సహిత కమలాత్మిక మహాలక్ష్మి హెూమం నిర్వహించారు. ఆదివారం 1,116 మంది దంపతులచే మహాయజ్ఞం అనంతరం పూర్ణాహుతి ఆశీర్వచనం చేయనున్నారు. హెూమం చేయాలనే సంకల్పం కలిగి ఉన్న సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ట్రస్ట్ సభ్యులు కోరారు.

**హాజరు కానున్న ప్రముఖులు..**నేడు పులుకుర్తి లో ధన్వంతరి



సహిత హనుమాన్ మహాయజ్ఞం వీక్షించడానికి ముఖ్య అతిథులుగా పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సత్యనారాయణ గౌడ్, డీఎస్పీ జూపల్లి శివరామయ్య, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాస్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ దొడ్డ మోహన్ రావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్, హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తోట సురేష్, వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ హాజరు కానున్నట్లు శ్రీ బాల మానసా మహావిద్యా పీఠంస్వామీజి శిష్య బృందంమరియు పడకంటి జ్యోతిఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షురాలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ వల్లే దేశవ్యాప్త కులగణనకు కేంద్ర నిర్ణయం

హసన్ పర్తి, మే-03(ప్రజాజ్యోతి):

**-టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య**

కాంగ్రెస్ పార్టీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన, జనగణన చేస్తామని నిర్ణయం తీసుకుందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య అన్నారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాజభద్రయ్య పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర చేసి ఈ దేశంలో 70ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇంకా నిరుపేదలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉండడానికి కారణం తెలుసుకొని దేశంలో కులగణన చేస్తానని మాట ఇచ్చినాడు.ఆ మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణనను చేసి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ ఆలోచనతోనే దేశ వ్యాప్తంగా కుల గణన అంశం చర్చకు వస్తుందని, దీని కోసం ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా రాహుల్ గాంధీకి రాజభద్రయ్య ధన్యవాదాలు తెలిపారు.



# ముదిరాజ్ హక్కులకై తెగించి కొట్లాడుదాం..తెగబడి సాధించుకుందాం..!

- ఆత్మ గౌరవ పాదయాత్ర కు జననీరాజనం పలుకుతున్న ముదిరాజులు
- ఉత్సాహంగా సాగుతున్న పాదయాత్ర
- ఈ యాత్ర ఆరంభం మాత్రమే...దారం యువరాజు ముదిరాజు
- బిసి డి నుండి బిసి ఏ లోకి మారే వరకు ఆగదు మా పోరాటం..
- తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్



సంగెం,మే03(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని,చెరువు విస్తీర్ణంతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ మత్స్యకారుడికి మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారంయువరాజుముదిరాజ్ అన్నారు.అదేవిధంగాముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏ కు మార్చాలని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముదిరాజులకు టికెట్స్ కేటాయించాలని తెలిపారు.ఏళ్లు నిండిన ప్రతి ఒక్క ముదిరాజులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క ముదిరాజుకు చెరువు శిఖంతో సంబంధం లేకుండా సభ్యత్వం ఇవ్వాలని తెలిపారు.ముదిరాజ్ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలని అన్నారు.ముదిరాజ్ కార్పొరేషన్ కు సంవత్సరానికి రూపాయలు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని 75% సబ్సిడీ సంక్షేమ పథకాలు చేపట్టాలని అన్నారు.ముదిరాజ్ మత్స్యకారుల మీద దాడులకు పాల్పడుతున్న వారి మీద చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు.ముదిరాజులు జనాభాలో ఎక్కువగా ఉన్న వారికి అందాల్సిన ఫలాలు అందడం లేదని విద్యా ఉద్యోగ రాజకీయ పరంగా అన్ని రంగాల్లో వెనుకబడ్డారని వారికి న్యాయం చేసేందుకు పాదయాత్ర చేపడుతున్నానని తెలిపారు.ముదిరాజ్ కులంలోని పెద్దలు సంఘాలు అంతా స్వచ్ఛందంగా మద్దతు తెలిపి నీవెంట మేముంటామని భరోసా ఇస్తున్నారని ఎక్కడికి వెళ్లిన పెద్ద సంఖ్యలో మహిళలు హారతులతో స్వాగతం పలుకుతున్నారని వారికి ఎప్పటికీ అండగా ఉంటానని భారోసానిచ్చారు.



## హసన్ పర్తిలో కాలం చెల్లిన ఐస్ క్రీముల విక్రయం

**-టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడి**

హసన్ పర్తి, మే-03(ప్రజాజ్యోతి):హసన్ పర్తి మండల కేంద్రంలో అను మార్కెటింగ్ ఐస్ క్రీమ్ డిస్ట్రిబ్యూటర్స్ పై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. అందులో కాలం చెల్లిన ఐస్ క్రీమ్ డబ్బాలు వెలుగు చూసాయి. వీటి విలువ సుమారుగా 50వేల రూపాయలు వరకు ఉంటుందని అంచనా. హసన్ పర్తి పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.



## ఆకస్మిక తనిఖీలు చేసిన డీఎంహెచ్ఓ అప్పయ్య



పరకాల, మే 03, ప్రజా జ్యోతి: హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య పరకాల పి పి పి యూనిట్ ,ఎన్సిడి క్లినిక్, మేటర్నిటీ యూనిట్, సిహెచ్ లను శనివారం రోజు ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులైనటువంటి హైపర్ టెన్షన్ , డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆస్పత్రులలో అందుతున్న సేవలను ఎన్సిడి రీ స్క్రీనింగ్ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పరకాల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్నటు వంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, వేసవికాలంలో హీట్ వేవ్ ,సన్ స్ట్రోక్, ఓఆర్ఎస్ నిల్వ ఎన్సిడి మందులు స్టాక్ ను పరిశీలించి వైద్య సిబ్బందిని విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వీరితోపాటు ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇత్తదారు అహ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరకాల వైద్యాధికారి డాక్టర్ దివ్య, పల్లె దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ అపర్ణ, సిస్టర్లు నాగమణి,వెంకటలక్ష్మి, సునీత, సీనియర్ అసిస్టెంట్ ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడులు

**35 లీటర్ల గుడుంబా, ఒక బైక్ స్వాధీనం**



పరకాల, మే 03, ప్రజా జ్యోతి: పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధి నడికూడ మండలంలో కౌకొండ గ్రామంలో శనివారం పరకాల ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి గుడుంబా తయారు చేస్తున్న సున్నపు రాజేందర్ ను అరెస్ట్ చేసి అతడి ఇంటివద్ద నుండి గుడుంబా తయారీకి నిల్వ ఉంచిన (800)లీటర్ల చక్కెర పానకంను ధ్వంసం చేసి (20) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు పరకాల శివారులో రూట్ వాచ్ నిర్వహించి రేగొండ మండలం రామన్నగూడెం నుండి పరకాలకు గుడుంబా రవాణా చేస్తున్న బైక్, (15) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు ఆజిమీరా శివపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టీ తాతాజీ తెలిపారు. ఈ దాడులలో ఎస్సైలు సులోచన, జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, సమ్మయ్య, విజయ్ కుమార్, దిలీప్, సత్యయ్యలు పాల్గొన్నవారు.

# బీసీ నేత జక్కని సంజయ్ ఘన స్వాగతం

**ఈనెల 5 నుంచి బీసీల మేలు కొలుపు యాత్ర విజయవంత చేయండి..**

**బీసీ ఆజాది ఫెరదేసన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్..**

**ఈనెల 21, 22న వరంగల్లో యాత్ర..**

**బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 03 (ప్రజా జ్యోతి):** బీసీల హక్కుల కోసం గత 12 సంవత్సరాలుగా పోరాడుతూ, గతంలో కుల గణన సాధన కోసం ఆమరణ నిరహార దీక్షతో రాష్ట్రంలో కుల గణన సాధించి, దేశ వ్యాప్తంగా కుల గణన సాధన కోసం డిల్లీలో పోరాడి తన స్వగ్రామానికి వెళ్తున్న బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కు బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన వరంగల్ జిల్లా బీసీ ఆజాద్ ఫెడరేషన్ కమిటీ ను కాజీపేట ప్రారంభంలో స్వాగతం పలికి కాకతీయ యూనివర్సిటీ వరకు కార్లతో ర్యాలీ నిర్వహించి అనంతరం పూలే దంపతుల విగ్రహాలకు పాలాభిషేకం చేసి, పుల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , అనంతరం సత్కరించిన బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, ఆయనతోపాటు రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే లకు ఘనంగా సన్మనించారు. ఈ సంజయ్ నేత మాట్లాడుతూ కుల గణన సాధన కోసం గత 6 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్నామని, పలు మార్లు డిల్లీలో దీక్షలు చేశామని, జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేశామని, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో పోరాటాలు చేశామని, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను కలిసి వినతులు చేసి కుల గణన కోసం ఎన్డీఏ కూటమి, ఇండియా కూటమి పార్టీలను ఒప్పించమని చివంకు 22 రోజుల బీసీ ఆజాది సత్యాగ్రహ దీక్ష చేశామని ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి కుల గణన చేస్తామని ప్రకటించిందని అన్నారు, ఈ విజయం మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో బీసీలకు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాల లో మేమెంతో మాకంత వాటా అమలు కోసం పోరాటం చేస్తామని అన్నారు, కుల గణన సరియైన పద్ధతిలో జరిగే వరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. పల్లె పల్లెలో బీసీల పోరాటాన్ని బలోపేతం చేయడానికి ఈ నెల 5 నుంచి బీసీ మేలు కోలుపు యాత్ర చేస్తున్నామని యాత్ర ఈ నెల 21, 22 లలో హన్మకొండ, వరంగల్ జిల్లాలకు చేరుతుందని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి జినుకల లక్ష్మన్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, బీసీ ఆజాది మహిళా సమాఖ్య మహిళా ఉపాధ్యక్షురాలు బూర రమాదేవి, జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల సరస్వతి, జిల్లకార్యదర్శి పావుశెట్టి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండలాలకు అంతరాయం లేకుండా విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**నూతన విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన చేసిన మంత్రి దనసరి అనసూయ(సీతక్క**



**కొత్తగూడ మే 3 ప్రజాజ్యోతి:** కొత్తగూడ :నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి సీతక్క అన్నారు. శనివారం మండలంలోని బత్తులపెల్లి, గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్‌లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదలకు నిరంతరం కరెంటు సమస్య లేకుండా అందించాలనే లక్ష్యంతో,నేడు బత్తులపెల్లి ,కోమట్లగూడెం గ్రామాల్లో 4 కోట్లతో నూతనంగా మంజూరు చేయడం జరిగిందని,సబ్‌స్టేషన్ నిర్మాణాలను మూడు నెలల్లో పూర్తి చేయాలన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల పలు గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య తీరడంతో పాటు నిరంతరం విద్యుత్ అందుతుందన్నారు. బత్తులపెల్లి లో 2 కోట్లు, కోమాట్లగూడెంలో 2 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలపై దృష్టి సారించిన విద్యుత్ యంత్రాంగంలో వోల్టేజీ సమస్యను రూపు మాపేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలు నానా పాట్లు పడే వారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరంతరం విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. అదేవిధంగా విద్యుత్ ప్రమాదాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. పంట పొలాల వద్ద నాణ్యమైన విద్యుత్ అందించటంలో ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందని అన్నారు. అదే కాకుండా ఈ గిరిజన ప్రాంతం లో లో ఓల్టేజ్ సమస్యలు తీర్చడం కోసం సుమారు 75 కోట్ల వ్యయం తో 132/33కేవీ మడగూడెం ఉపకేంద్రం మంజూరు చేయించి త్వరలో పనులు మొదలు పెడతారని తెలియ చేశారు మరియు ఇప్పుడున్నటువంటివిద్యుత్ ఉపకేంద్రాలకు దూరంగా ఉన్నటువంటి ప్రాంతాలైన కామారం మరియు మొండ్రాయి గూడెం విద్యుత్ వినియోగదారుల అవసరార్థం విద్యుత్ ఉపకేంద్రాల ప్రతిపాదనలు పంపించాలానీ విద్యుత్ అధికారులకు ఆదేశించారు.మరియు విద్యుత్ భద్రత మరియు పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని గోడ పత్రికను మరియు కర పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మినిస్ట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ పొదుపును మరియు విద్యుత్ భద్రతను పాటించాలని పలు సూచనలు చేస్తూ రైతులు వాడే విద్యుత్ మోటర్లకు ,స్టార్టర్ లకు ఎర్తిర్ చేసుకోవాలని అన్నారు. ఇంట్లో తప్పనిసరిగా ఎర్తిర్ చేసుకోవాలని అన్నారు.అలాగే గాలి దుమారం వచ్చినప్పుడు వైర్లు తెగిపడితే ప్రజలు గమనించాలని అన్నారు.రానున్న కాలం లో ఈ రెండు మండలలో ఒక్క విద్యుత్ ప్రమాదం జరగకూడదని ఆదేశించారు.అర్హులైన గృహజ్యోతి లబ్ధిదారులకు ముందు ముందు అవకాశం కల్పిస్తామని అన్నారు.అలాగే అవసరమైన చోట వ్యవసాయ దారులకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాలలో ఇంటి వాడకానికి మరియు వ్యవసాయ దారులకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించి లో ఓల్టేజ్ సమస్యలు తీరుస్తామని అన్నారు.కచ్చితంగా ఇతర మండలాల వలే కొత్తగూడ గంగారం మండలాలను అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.అదేవిధంగా కొత్తగూడ గంగారం మండలాలలో దాదాపు అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని , త్వరలో మిగిలిన రోడ్లను కూడా ప్రతి గ్రామం లో గల్లీ గల్లీన నిర్మాణం చేపడతామని అన్నారు. గతంలో గంగారం మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా వాగులు ఉధృతంగా ప్రవహించడంతో అనేక ఇబ్బందులు పడేవారని నేడు ఆ సమస్య లేకుండా బ్రిడ్జిలు కల్వర్ట్ ల నిర్మాణం, వెడల్పు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాజు చౌహాన్ చీఫ్ ఇంజనీర్,జె.నరేష్ ఎస్ ఈ మహబూబాబాద్, పి.విజయ్ ఆపరేషన్ డిఈ మహబూబాబాద్ , సునిత కన్స్ట్రక్షన్ డి ఈ , కవిత ఆపరేషన్ ఏడిఈ గూడూరు, ఐలయ్య కన్స్ట్రక్షన్ ఎ డిఈ , ప్రణయ్ ఎ డిఈ సివిల్, సురేష్ ఎ ఈ ఆపరేషన్,రమణ ఎ ఈ కన్స్ట్రక్షన్, శ్రీధర్ ఎ ఈ సివిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేయండి

**- మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్**




**మరిపెడ,మే03(ప్రజా జ్యోతి):** తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ మరిపెడలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపిసి సిఇసి ఎంఈసి గ్రూపులలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలయింది.ఈనెల ఐదు నుండి 20వ తారీకు వరకు ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని,ఎంపికైన విద్యార్థుల జాబితాను ఈనెల 25వ తారీఖున పాఠశాల నోటీస్ బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ ఒక ప్రకటనలో తెలిపారు.సర్టిఫికెట్ల ధృవీకరణ,ప్రవేశ ప్రక్రియ మే 27 నుండి 31 మే,2025 వరకు పూర్తవుతుంది అని ఆయన తెలిపారు.సీట్ల కేటాయింపు పదవ తరగతి ఫలితాల మెరిట్ ఆధారంగా,రిజర్వేషన్ల ప్రకారం నిర్వహిస్తామని అన్నారు.ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య,ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత నోట్‌బుక్‌లు, ఏప్సెట్,నీట్ కోచింగ్,కెరీర్ కౌన్సెలింగ్,వృత్తిపరమైన కోర్సులు,పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు,పని గంటలకు మించి వివిధ సహ-పాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు



**వర్ధన్నపేట , మే 3 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట డివిజన్ లో, డి ఈ ఆనంద్ టెక్నికల్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. డి ఈ బిక్షపతి వరంగల్ రూరల్ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాల భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు విద్యుత్ వారోత్సవాలు సందర్భంగా వర్ధన్నపేట పర్వతగిరి రాయపర్తి ఏరియాలలో విద్యుత్ భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వర్ధన్నపేట సబ్ డివిజనల్ ఏడి నటరాజ్ అధ్యక్షతన జరిగింది. విద్యుత్ భద్రతపై స్టాపు సిబ్బందితోపాటు ప్రజలకు రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యుత్ సేఫ్టీ కోసం స్టాప్ కు హెల్మెట్ ఎర్త్ రాడ్స్ తదితర సమానులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏడి నటరాజ్, పర్వతగిరి ఏడి తిరుపతి , ఏఈలు లైన్మెన్ లు విద్యుత్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవాల వారి 50వ వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వెంకటాపురం,మే 03 (ప్రజాజ్యోతి)** :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సురవీడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్సనల్ ఓఎస్డి ఆవాల సత్యనారాయణ-హేమలత గార్ల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని దంపతులిద్దరిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు ను పూర్తి స్థాయిలో పూర్తి చేస్తాం

**రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి.**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి:** దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.

హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్చాలను అందజేశారు. దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాగునీటిపారుదల శాఖ ఈఎన్సి అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు**



**నర్సంపేట,మే 3,ప్రజాజ్యోతి:** మే 20.న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో సన్నాహాక సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, సిఐటీయూ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చాకాయల కృష్ణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,

**ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ:** కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తూ కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి ముందుకు తీసుకొచ్చి వీటికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలను అనిచి వేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 2025 -26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసింది సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది సామాన్యులపై బారాలు మోపి కార్పొరేట్ గుత్తా సంస్థలకు పెట్టుబడుదారులకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ప్రకటించింది అన్నారు.ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుక కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి ఈ సమ్మె సందర్భంగా నాలుగు లేబర్ కోడ్లను తిప్పుకొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల చట్టం చేయడం కోసం, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం పెంచడం కోసం పోరాడాలని అన్నారు, సంఘటిత అసంఘటిత కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఈ మే 20 న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, సిఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, నాయకులు బేసికె మొగిలి, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ సైన్సు క్యాంప్స్ ప్రారంభం




**నర్సంపేట,మే3,ప్రజాజ్యోతి:** జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత సైన్స్ సమ్మర్ క్యాంప్స్ లో భాగంగా జీవీవీ నర్సంపేటలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ అంగడి వెనుక భాగంలో ఉన్న భవనంలో సైన్సు సమ్మర్ క్యాంపు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ సమావేశానికి జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించారు. నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానంలో చిన్నారి విద్యార్థినీ,విద్యార్థులను తీర్చిదిద్ది,వారిని భావి భారత శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు . విద్యార్థి విద్యార్థులలో నిగూఢంగ దాగి ఉన్న జిజ్ఞాసను వెలికి తీసి అహ్లాద భరిత వాతావరణంలో వివిధ కళలని అందించడానికి జన విజ్ఞాన వేదిక నిత్యం ప్రయత్నిస్తున్నదని దీనిని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సమయం వృధా కాకుండా ఆటపాటలతో కూడినటువంటి శాస్త్రీయ విజ్ఞానాన్ని మరియు ఇతర కళారూపాలను విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంమా అదృష్టమని, అందకు జన విజ్ఞాన వేదికకు కృతజ్ఞతలు తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రెటరీ గుగులోతు సుధాకర్ రోజువారి షెడ్యూల్ ను ప్రకటిస్తూ మొదటి రోజు "కథా రచన", "చేతి వ్రాత మెరుగు "పైన నైపుణ్యం సాధించడం.రెండో రోజు భౌతిక, రసాయన శాస్త్రాలల్లో ప్రయోగాల్లో శిక్షణ.మూడో రోజు" ఒరగామి పేపర్ ఫోల్డింగ్ " సంగీత మెలకువలపై శిక్షణ నాలుగవ రోజు చిత్రలేఖనం,పెయింటింగ్ పై అవగాహన, నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఐదవ రోజు ఇంద్రజాల ప్రదర్శన,మిమిక్రీ, సంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవాధ్యక్షులు పెండం భాస్కర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నర్సంపేట పట్టణంలోని మూడవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలి అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలోమాతృభూమి చారిటబుల్ ట్రస్టు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత





**వెంకటాపురం,మే 03 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో మండలంలోని టేకులబోరు సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా చర్ల నుండి వెంకటాపురం వైపు వస్తున్న డీసీఎం ఎంహెచ్ 04జిఆర్,గూడ్స్ క్యారియర్ టీఎస్ 02 యుడి నెంబర్లు గల రెండు వాహనాలను పరిశీలించగా అందులో మొత్తం(44) పశువులు ఉన్నాయని,వాటిని అక్రమంగా రవాణా చేస్తున్న కాళ్ల కృష్ణ,షేక్ అలీ భాష,మారపాక రాజు,ఇనుగాల ఐలయ్య,ఇనుగాల లక్ష్మణ్ అను ఐదుగురు వ్యక్తులు సుమారు రూ.4,40,వేల విలువ గల మూగజీవాలను తరలిస్తుండగా వాటిని స్వాధీన పరచుకొని పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని,సేఫ్ కస్టడీ గురించి పశువులను గోషాలకు తరలించమని ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి



**హసన్ పర్తి, మే-03(ప్రజాజ్యోతి):** ఈ రోజు హసన్ పర్తి మండల కేంద్రం లో సిపియం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పుల్ల అశోక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. సమావేశం ప్రారంభంలో పహేల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు,ఆటో డ్రైవర్లకు రూ.12,000, గృహలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500, కొత్త రేషన్ కార్డులు, జీరో కరెంటు బిల్లులు వంటి హామీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా, మండలంలోని గ్రామాల్లో నెలరోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో అనేక ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చినట్టు తెలిపారు. ముఖ్యంగా హసన్ పర్తి టౌన్, నాగారం, మునిపెల్లి, జయగిరి, పెంబర్తి, ఎర్రగట్టుగుట్ట, భీమారం, మల్లారెడ్డి పల్లె గ్రామాల్లో ఉన్న సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్,వేలు రజిత, జూకంటి పద్మ, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు

# పార్టీ కార్యకర్తలే

### పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు

### ప్రతి కార్యకర్తకు న్యాయం.. ఎమ్మెల్యే నాగరాజు






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి.** ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు కల్పిస్తామన్న ఎమ్మెల్యే నాగరాజు. ఏ రాజకీయ పార్టీకైనా సంస్థాగత నిర్మాణమే ముఖ్యమని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. హనుమకొండ హంటర్ రోడ్డు లోని సి ఎస్ ఆర్ గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్నీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు %డ% హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, వరంగల్ జిల్లా పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ మహమ్మద్ అమీర్ అలీ ఖాన్ , మేడి రవిచంద్ర , హనుమకొండ పిసిసి పరిశీలకులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. నాయకులైనా, కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో, కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా,నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొం దించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజా మద్దతు బలంగా ఉందని, ఆ మద్దతును కాపాడుకోవాలంటే ప్రజల్లో విశ్వసం కలిగించే వ్యక్తులకు అవకాశాలు ఇవ్వాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, చుట్టపు చూపులా వచ్చిపోతే ప్రజలు నమ్మరని అన్నారు. పిసిసి మార్గదర్శల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో 100శాతం నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశాలు దక్కుతాయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు పులి అనిల్ కుమార్, పీసీసీ సభ్యులు నమ్మిండ్ల శ్రీనివాస్, ఎఐసిసి యూత్ కాంగ్రెస్ నాయకురాలు తకెల్లపల్లి సాగరిక రావు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులు, సీనియర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి స్తంభాల ఆలయాన్ని పరిశీలించిన కుడా చైర్మన్ ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి**

వేసవి సెలవుల వల్ల ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సంఖ్య బాగా పెరుగుతున్న దృష్ట్యా ఆలయ వెలుపల అభివృద్ధి కోసం, పరిసరాల పరిశీలనలో బాగంగా ఆలయం చుట్టు పక్కల మౌలిక సదుపాయాలు, పర్యాటకులకు భక్తులకు సులభంగా అందుబాటులో ఉండేలా కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి దృష్టి సారించారు. ఆలయం చుట్టుపక్కల ఉన్న స్థలం, దాని పరిసరాలు, ఇతర మౌలిక సదుపాయాలు, కుడా గార్డెన్ ఎలా ఉన్నాయో పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావులతో కలిసి పరిశీలించారు. ఆలయానికి వచ్చే ప్రజల కోసం నీరు, పార్కింగ్, మరుగు దొడ్లను, ఆలయం చుట్టూ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో పరిశీలించారు. పూర్వం కుడా నిధుల ద్వారా గుడి ప్రధాన ద్వారం నుంచి వరంగల్-హనుమకొండ ప్రధాన రహదారికి మధ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని, ఆలయం ప్రధాన ద్వారం ఎదుట రూ.కోటి తో సుందరీకరణ చేసినట్లు వివరించారు. చుట్టు పక్కల స్థలాలను సేకరించి పార్కింగ్ కోసం, పర్యాటకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరిసరాల పరిశీలన ఆధారంగా, అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకుల కోసం సులభమైన మార్గాలు, భద్రతా చర్యలు, ఆలయం చుట్టు పక్కల ప్రాంతం అందంగా, ఆకర్షణీయంగా కనిపించేలా చూడటం తదితర అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.

## రైతును మోసం చేస్తే సహించం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి మే 03:**

ధాన్యం కొనుగోలు సెంటర్లలో తరుగు పేరుతో రైతును మోసం చేస్తే సహించమని కఠిన చర్యలు ఉంటాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో జీవనజ్యోతి స్లేరపి మహిళ సమైక్య వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే జీఎస్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు తరుగు లేకుండా లాభం పొందాలని వారు సూచించారు. అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్స్, గన్నీలు,వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతు కుటుంబాల వివరాలు పంట నష్టం వివరాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంట నష్ట వివరాలను వ్యవసాయ ఉద్యాన శాఖల వివరాలను సక్రమంగా పంపించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు మహిళా సమైక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రపంచ తెలుగు సాహితీ మహోత్సవాలకు మాన్యపు బుజేందర్‌కు ఆహ్వానం

**పాలకుర్తి మే 03/ ప్రజా జ్యోతి/**
ప్రపంచ తెలుగు సాహితీ కళావేదిక పట్టాభి మహోత్సవాలకు మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన కవి కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు విజేందర్ కు ఆహ్వానం పంపినట్లు శనివారం వారు తెలిపారు.ఏలూరులో మే 10, 11 లలో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు- శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలలో పాల్గొనాలని ఆహ్వానం అందజేశినారు. జనగామ జిల్లా బమ్మెర గ్రామానికి చెందిన కవి,కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజే%శీ%ధర్ కు ఆహ్వానం అందినట్లు తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంప్రదాయ పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారథి లు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు నిర్వహిస్తున్నారని, సాహితీ పట్టాభిషేక మహోత్సవాలలో పాల్గొని ప్రతిభను కనబరిచాలని కోరుతూ ఆహ్వానం పంపినట్లు బుజే%శీ%ధర్ వెళుతున్నానని తెలిపారు.



## 47,05,452 ల కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సాం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,మే 3:**
శనివారం ఉదయం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 47 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 47,05,452 విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్నుద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అండగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పంపిణీ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులు, అధికారులతో కలిసి గ్రూపు ఫోటో దిగారు.



## పేద ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

**అన్నా అంటే నేనున్నానని భరోసా ఇచ్చి సహాయం చేస్తున్న మహా మనిషి శ్రీనివాస్ రెడ్డి**

**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు**

**బాధిత కుటుంబాలకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి .**

**రాయపర్తి ,మే 3, ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండలం లోని మైలారం గ్రామంలో చిర్ర కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, శనివారం వారి కుటుంబ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, 5 కేజీల ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఎండీ యూసఫ్, చిర్ర బిక్షపతి, గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-నష్టపరిహారం ఎకరాన 50,000 ఇవ్వాలి-బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 3 (ప్రజా జ్యోతి) :**
మహాదేవపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శనివారం రోజున ఎర్ర చెరువు కళ్ళల్లో పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు.గత రెండు రోజుల క్రితం భారీ వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పండించిన పంట వడ్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా అకాల వర్షాలతో పంట అంతా చెరువులకు కొట్టుకెళ్లిందని నష్టపోయిన రైతులు లబోదిబోమం టున్నారని ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు భరోసా కల్పిస్తూ తక్షణమే అధికారులతో వివరాలు సేకరించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. అలాగే అప్పపోయిన రైతులను ఓదారుస్తూ ఎల్లవేళలా మీ పక్షాన పోరాడతామని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాన 50 వేల రూపాయలు ఇవ్వాలని తక్షణమే కళ్ళల్లో ఉన్న వడ్లను కొనుగోలు చేసి రైతులకు భరోసా ఇచ్చి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు.

## రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది

**ప్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతయ్య**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 3 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అదే కాకుండా భారీ వర్షపాతం వల్ల 174 మంది రైతుల వడ్లు కళ్ళములో సుమారుగా 14000 వేల క్వింటల్లు రాగా సుమారుగా 64 మంది రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారు. దీనిని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వగా సంబంధిత అధికారులతో పర్యవేక్షించి పూర్తిస్థాయిలో నష్టపోయిన వివరాలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వారికి సహకారం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అదే కాకుండా ఏ రైతు నష్టపోకుండా ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో రైతులకు అండగా ఉంటామని ప్యాక్స్ చైర్మన్ తిరుపతయ్య తెలిపారు. ప్రతిపక్ష నాయకులు నష్టపోయిన రైతుల దాని గురించి రాజకీయ%శీ% చేరడం సబబు కాదని విజ్ఞతతో ఉండాల్సిన ప్రతిపక్షాలు ఇష్ట రీతిలో మాట్లాడడం సరికాదని అకాల వర్షాలు చెప్పి రావని అలాంటిది విజ్ఞత లేని రాజకీయ నాయకులు బాధ్యత రహితంగా మాట్లాడడం మానుకోవాలని ప్రతిపక్ష నాయకులు సలహాలు సూచన ఇవ్వాలని తిరుపతయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి భాయ్, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, గుడాల శ్రీనివాస్, వామన్ రావు, కోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగణన, కులగణన చారిత్రాత్మక నిర్ణయం



**నర్సంపేట,మే 3,ప్రజాజ్యోతి:**దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చాలా గొప్పది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపం చంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

## ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య

**భూపాలపల్లిజిల్లాస్టాఫ్ రిపోర్టర్మే3(ప్రజాజ్యోతి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చిదనపల్లి గ్రామానికి చెందిన మార్క రాజేందర్ వయసు 37 అను అతను కాటారం మండల కేంద్రంలో ఫెర్టిలైజర్ షాప్ నిర్వహిస్తుంటాడు అతని వద్ద ఎరువులు కొన్న రైతులు ఉద్దెర తీసుకొని ఇవ్వకపోవడంతో సుమారుగా 20 లక్షల అప్పు కావడంతో మహాదేవపూర్ మండల కేంద్రంలో వాటర్ ట్యాంకుల వద్ద ఉరివేసుకొని మరణించాగా సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలాన్ని మహాదేవపూర్ ఎస్సై టీ.శశాంక్ చేరుకొని భార్య మార్క ప్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**ప్రజా సంఘాల డిమాండ్,**

**శాయంపేట మే 3 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వము మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి ముందుకు రావాలని ప్రజా సంఘాల నాయకులువంగరి సాంబయ్య. చింతల భాస్కర్. అంకేశ్వర ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నక్సలైట్ల సమస్యను శాంతి భద్రత సమస్యగా చూడకుండా ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మావోయిస్టుల పేరుతో ఈ దేశము ఉలవాసులైన ఆదివాసీలను అడవి నుండి బయటకు పంపే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని వారు మండిపడ్డారు. గత ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమం కోసం ఎన్నో రకాలైన అడవి హక్కుల చట్టాలను తెచ్చినప్పటికీ వాటిని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కి ఆదివాసులపై యుద్ధాన్ని ప్రకటిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులో జాడ లేకుండా చేస్తానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రతిజ్ఞ పూనటం హేయమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలను కొట్టి సంపన్నులకు ఊడేగం చేసే విధానాలను ప్రోత్సహిస్తుందని వారన్నారు. రాజ్యాంగ హక్కులను పేద ప్రజలకు పూర్తిగా అందించినప్పుడు సామాజిక అసమానతలు లేకుండా ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలను ప్రజల చెంతకు చేర్చినప్పుడు మావోయిస్టు సమస్య ఉండదని అన్నారు. ప్రభుత్వాలు పేద ప్రజలకు చెందాల్సిన ఎన్నో రకాలైన సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపకుండా వారిని ఆకలితో మాడే విధంగా చేస్తున్నంతకాలము ప్రజల మనసులలో ప్రభుత్వాల పట్ల పూర్తిస్థాయి వ్యతిరేకత వ్యక్తం అవుతుందని తెలిపారు.



మావోయిస్టులను అణిచివేయాలని పేరుతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ ప్రజా సంక్షేమమే పరమపదిగా పనిచేసినప్పుడు ప్రజల్లో సామాజిక అసమానతలు అంతరించి పోతాయని అప్పుడు సమాజంలో అందరూ సమానమైన భావన గుర్తిస్తారని ప్రభుత్వాలు ప్రజా ఉపయోగ కార్యక్రమాలను నిర్వహించకుండా ప్రభుత్వాల తప్పులను ప్రశ్నించకుండా చేయడంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వము మావోయిస్టులు సౌమ్య మానాన్ని పాటించి కాల్పుల విరమణను పూనుకోవాలని కోరారు. ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాలలో పోలీసులు వికృతి చర్యలకు పాల్పడుతున్నారని . అటవీ భూములను అక్కడి ఖనిజ సంపదను సంపన్నులకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మావోయిస్టు సమస్యను సామాజికపరమైన సమస్యగా గుర్తించి అసమానతలు తగ్గించి ప్రజలంతా ఒక్కటి అనే భావనను తీసుకు వచ్చినప్పుడు ఆ సమస్యకు నిజమైన పరిష్కారం చూపినట్టు అవుతుందని ప్రభుత్వము మావోయిస్టులు శాంతి చర్చలకు పూనుకోవాలని కోరారు.

# జాబ్ మేళా విజయవంతం పట్ల ఎమ్మెల్యే హర్షం

**సహకరించిన అధికారులకు సన్మానం**




**గణపురం ప్రజాజ్యోతి మే 03:** గత నెల 27న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం కావడం పట్ల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అనంతరం అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఎస్ఐ రేఖ అశోక్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జాబ్ మేళా విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే వేదికపై కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్నా-రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి.**

**రాయపర్తి, మే 3, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం మహబూబ్ నగర్,గణేష్ కుంట తండా,రాగన్న గూడెం మీదుగా పెరికేడ్ గ్రామలలో సాగిన జై భీమ్ జై బాపు,జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగింది,మరియు తెలంగాణ రాష్ట్రముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, మరియు జై బాపు, జై బీమ్, జై సంవిధన్ కార్యక్రమము లో పాలకుర్తి ఇంచార్జ్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శాలువాలతోసన్మానించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ప్రజాల%శీ%దరి చేత ప్రతిజ్ఞ చేయించారు,నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, దేశాన్ని పరీక్షించుకుందాం అనే నినాదాల తో ముందుకు సాగారు,ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు,రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే నేడు బీజేపీ ప్రభుత్వం



ప్రధాని మోదీ ఆధ్వర్యంలో తిరోగమనంలో పయనిస్తు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రతీ గడపకు వెళ్లి జైభీమ్ జైబాపు జైసంవిధాన్ కార్యక్రమం గురించి వివరిస్తామన్నారు,ప్రజా సమస్యల పరిష్కారం నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి లక్ష్యమని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఉస్మాన్ , గోవర్ధన్ రెడ్డి మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ మరియు మండల ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి

**కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ఇరవెన్ను గ్రామ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్**

**పాలకుర్తి మే 03/ ప్రజా జ్యోతి /** నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే అశస్విని రెడ్డి నిర్వహిస్తు న్నారని బిర్రు సోమేశ్వర్ తెలిపారు. శనివారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అశోక్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న ,మాజీ నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి ,గ్రామ యూత్ ప్రసిడెంట్ ముస్కు రాంరెడ్డి ,తొడుసు మల్లేష్,కొడిశాల బాబు, గోరంతల ఎల్లస్వామి ,లొంక



లక్ష్మీనారాయణ ,యరా నర్సి రెడ్డిలి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అప్పు డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడు వినూతన రీతిలో ఫ్లెక్సీల ఏర్పాటు

**శాయంపేట మే 3 ప్రజా జ్యోతి :** అప్పు పైసలు ఇవ్వకపోవడంతో ఒక బాధితుడు వినూతన రీతిలో గ్రామాలలో అప్పు తీసుకున్న అతని ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు, వివరాల్లోకి వెళితే మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బాధితుడు మునిగండ్ల సందీపు రెడ్డి ఐరన్ షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంటాడు, అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ భర్త పోతు రమణారెడ్డి కి 12లక్షల 80 వేలు అప్పుగా ఇచ్చాడు, ఇప్పుడు బాధితుడు డబ్బులు అడగడంతో డబ్బులు ఇవ్వకుండా పోతు రమణారెడ్డి కాలయాపన చేస్తున్నాడని బాధితుడు తెలిపాడు. ఈ సందర్భంగా గ్రామాలలో పోతు రమణారెడ్డి ఫోటోతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నానని చెప్పుకొచ్చాడు, నేను అప్పుగా ఇచ్చిన డబ్బులతో తన సొంత విలాసవంతమైన ఇల్లు నిర్మించుకున్నాడు అని తెలిపాడు. అతని గృహప్రవేశానికి మాజీ ఎమ్మెల్యేలను పిలుచుకొని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నాడు అని వాపోయాడు,కాగా నా ఐరన్ షాప్ నందు కాంట్రాక్టుల పనుల కోసం సిమెంటు ఐరన్







తీసుకోవడం జరిగిందని 5,80,000 తన కాంట్రాక్టులకు ఉపయోగించుకోవడం జరిగిందని తెలిపాడు. పోతు రమణారెడ్డికి అప్పు ఎక్కడ పుట్టకపోవడంతో పలుమార్లు బ్రతిమిలాడితే ఇతరుల దగ్గర ఇప్పించినానని తెలిపాడు. అప్పుల గురించి నా భార్యకు చెప్పవద్దు అని బ్రతిమిలాడే వాడని తెలిపాడు. అప్పు ఇచ్చి తిరిగి అప్పు అడగడం వలన నాకు పెద్ద పెద్ద అధికారులు,పార్టీ లీడర్లు తెలుసు అని నేను చెల్లించను ఏమి చేసుకుంటావో చేసుకో అని మొరి చేస్తున్నాడని తెలిపాడు,పోతు రమణారెడ్డి ని పలుమార్లు నాయొక్క డబ్బును అడిగినందుకు తిరిగి చెల్లించకపోవడంతో నాపై అనవసరమైన విష ప్రచారం చేస్తున్నాడు అని తెలిపాడు. అతనికి ఇచ్చిన డబ్బుల వివరాలు వాయిస్ రికార్డుల సాక్షాలతో ఉన్నప్పటికీ ఇవ్వను అనడంతో పత్రాలను ప్లెక్సీ ల పై ముద్రించి గ్రామాలలో వినూతన నిరసన తెలుపుతున్నానని తెలిపాడు. ఇలాంటి వారికి డబ్బులు ఎవరు కూడా ఇవ్వద్దంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

హసన్ పర్తి, మే-03(ప్రజాజ్యోతి):భారతీయ జనతా పార్టీ,భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మంత్రివర్గం చారిత్రాత్మక కుల గణన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గోపాలపురం (55,56,65 జోన్) అధ్యక్షులు బండి హరీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గోపాలపురం జంక్షన్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం




నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు,బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం కుల గణనను రాబోయే జనగణనలో చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని. చరిత్రలో చివరిసారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిందని,మళ్ళీ 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం.కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరమని,బీజేపీ దృష్టికోణం స్పష్టంగా ఉంది. కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుంది. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్ రామిండ్ల బాపురావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ తక్కలపల్లి అమృతారావు,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అలుగునూరి కృష్ణంరాజు,జోనల్ ఉపాధ్యక్షులు ఎర్రవల్లి లక్ష్మణ్ రావు,బుచ్చి రాములు,ప్రధాన కార్యదర్శి పప్పు రమేష్ , మహిళా మోర్చా నాయకురాలు బొట్ల మమత,మండల కార్యదర్శులు ఇమ్మడి సందీప్ కుమార్, బండారి కుమార్ ఎల్లావుల లింగమూర్తి ,ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ బాలరాజు , బిజెవైఎం ప్రెసిడెంట్ శిలగాని కార్తీక్ ,పార్టీ నాయకుడు జోగు వెంకటరాజం,ఆరే రోహిత్ రెడ్డి,బొట్ల ప్రశాంత్, తాడెం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల నష్టం పై విస్తరణ అధికారులకు సమాచారం ఇవ్వాలి

**నష్టపోయిన తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి**



**సునీల్ కుమార్**

**గణపురం ప్రజాజ్యోతి మే 03:**
బుధ, గురువారాల్లో కురుసిన వర్షాలు గాలుల వల్ల జిల్లాలో ఉద్యాన పంటలకి నష్టం జరగగా శనివారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ.సునీల్ కుమార్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం సమీపంలో దెబ్బతిన్న రత్నం బాబుకు చెందిన మామిడి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రేగొండ మండలంలోని రేపాక, భాగర్తీపేట లో అరటి పంట లను మహాదేవపూర్ ఉద్యాన శాఖ అధికారి వై. మణి మహా ముత్తారం మండలంలోని పోలారంలో మునగ తోటను సందర్శించి జరిగిన నష్టాన్ని అంచన వేయడం జరిగిందన్నారు రైతులు ఉద్యాన పంటల పరంగా నష్టం జరిగిన వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు వ్యవసాయశాఖ మండల అధికారులకు గాని, ఉద్యాన శాఖ అధికారులకు గాని సమాచారం అందించాలన్నారు.

## దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు కోసం బీజేపీ నాయకుల వినతిపత్రం


**దామెర, మే 03 (ప్రజాజ్యోతి)::**
దామెర మండల కేంద్రంలో బ్యాంకింగ్ సౌకర్యాల లేమి వల్ల ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని పరిష్కరించేందుకు బీజేపీ నాయకులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ ను కలిసి బ్యాంక్ శాఖ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దామెర మండలానికి చెందిన బ్యాంక్ వరంగల్ నగరంలో సేవలు అందిస్తుందటంతో ప్రజలు ప్రతి పనికి వరంగల్ వెళ్ళవలసి వస్తుందని వారు తెలిపారు. బ్యాంకింగ్ సదుపాయం లేకపోవడం వల్ల రైతులు, మహిళా సంఘాలు, వృద్ధులు, వ్యాపారులు, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ నాయకులు బ్యాంకు అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా శ్రీరాం రెడ్డి మాట్లాడుతూ.. దామెర మండలంలో బ్యాంక్ శాఖ లేకపోవడం ప్రజలకు అనేక ఇబ్బందులను కలిగిస్తోంది. లావాదేవీల కోసం వారు ఇతర మండలాలకు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా పింఛనుదారులు, రైతులు, మహిళా సంఘాలకు ఇది పెద్ద సమస్యగా మారింది. బ్యాంక్ అధికారిక శ్రేణి తక్షణమే స్పందించి బ్యాంక్ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డా. పెసరు




విజయచందర్ రెడ్డి ఈ అంశాన్ని కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ కి వివరించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ కు దీనిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. బ్యాంకు శాఖ కోసం బీజేపీ నాయకుల పోరాటం ఫలిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. త్వరలోనే దామెర మండలం కేంద్రంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు జరుగుతుందని, ప్రజలకు ఇది గొప్ప ఉపశమనం కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు మరియు దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,**




**శాయంపేట మే 3 ప్రజా జ్యోతి :**
గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసి ఉపాధి వైపు మళ్ళించే విధంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువకులు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో నాలుగు నెలలు వివిధ రంగాలలో ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి, ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ జ్ఞానాన్ని పెంచి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే భూపాలపల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం ప్రధానంగా తీసుకున్నారని, ఈ కోవలోనే ఇలాంటి కార్యక్రమాలు, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. శిక్షణలో భాగంగా మండల పరిధిలో సుమారు 50 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు సునీల్, శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణిబిమారేపల్లి రవీందర్ చిందం రవి దుబాసికృష్ణమూర్తి భాస్కర్ మారేపల్లి రాజు కటయ్య కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**




**గణపురం ప్రజాజ్యోతి మే 03:**
పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో 37 మంది లబ్ధిదారులకు 37, లక్షల కు పైగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుంది అని ఇప్పటికే ప్రజా ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఏసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలకు గన్ని సంచుల కొరత



**శాయంపేట మే 3 ప్రజా జ్యోతి :**
మండలంలోని పలు ఐకెపి కేంద్రాలకు గన్నిసంచుల కొరత ఉండడంతో రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోయారు. రైతులు ఆరుగాల శ్రమించి పంట సాగు చేసి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు విక్రయించడానికి తీసుకొచ్చి మండుటెండలో తేమశాతం వచ్చేంతవరకు ఆరబెట్టుకొని గన్ని సంచులు కొరకు చూస్తున్నామని రైతులు చెప్పుకొచ్చారు. సంచుల కొరత ఉండడంతో ఐకెపి కేంద్రాల వద్ద రైతులు పండించిన ధాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి, పత్తిపాక గ్రామంలో ధాన్యం ఆరబెట్టుకోవడానికి స్థలం సరిపోకపోవడంతో ఐకెపి నిర్వాహకులు జెసిపి సహాయంతో తుమ్మ చెట్లను తీయించి మరింత స్థలాన్ని ఏర్పాటు చేశారు. సరైన సమయానికి సంచులు అందితే ధాన్యం ఎగుమతి అవుతుందని ఐకెపి నిర్వాహకులు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు గ్రామాలలో సగం వరకే వరి కోతలు జరగాయని పూర్తిగా కోతలు కాలేదని రైతులు చెప్పుకొచ్చారు. వాతావరణం చూస్తే ఈదురు గాలులతో వర్షం పడే సూచనలు కనబడుతున్నాయని రైతులను భయాందోళనకు గురిచేస్తుంది అని ఆరబోసి కుప్పకు ఊడ్చిన ధాన్యం తడిసి ముద్దవుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఐకెపి సెంటర్లు కు అందాల్సిన గన్ని సంచులను అందజేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**రైతు శ్రీనివాసరెడ్డి, పత్తిపాక:**



ఐకెపి కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి వారం రోజులు గడుస్తుందని తేమశాతం వచ్చినప్పటికీ ఐకెపి సెంటర్లో గన్ని సంచులు లేకపోవడంతో ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొందని తెలిపారు. వెంటనే ఐకెపి సెంటర్లకు సంచులు అందేలా చూడాలని కోరారు.

**రైతు కొంగరి కుమార్ స్వామి పత్తిపాక**



ఐకెపి సెంటర్లో సంచుల కొరత ఉండడంతో ధాన్యం ఎగుమతులు కాకపోవడంతో స్థలం సరిపోడం లేదని ఇప్పటివరకు ఐకెపి సెంటర్కు 5000 సంచులు మాత్రమే వచ్చాయని అవి కొంతమంది రైతులకు పంచారని మిగతా రైతులకు సంచులు అందకపోవడంతో ధాన్యాన్ని కుప్పలుగా చేసుకొని తాడిపత్రిలు కప్పుకొని సంచుల కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే సంచుల కొరత లేకుండా చూడాలని కోరారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 03:**
యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని కుర్మపల్లి , పెద్దపల్లి మండలం లోని అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలు, హమాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

# బస్టాండ్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే

**గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి మే 03:** గణపురం మండలం చెల్పూర్ లో రూ.5 కోట్లతో ఆధునిక హంగులతో బస్టాండ్ నిర్మాణం కొరకు జెన్కో అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీఎస్ఆర్ నిధులతో రెండెకరాల విస్తీర్ణంలో త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించిన ఎమ్మెల్యే ప్రయాణికులకు ఏడాది లోపు అందుబాటులోకి రానున్న చెల్పూర్ బస్టాండ్ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, జెన్కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే..

## మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం

**జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , మే- 03:**
మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కస్తూరిబాబ్ గాంధీ బాలిక విద్యాలయంలో గర్ల్స్ కోసం 15 రోజులపాటు నాలుగు నుంచి 20 వరకు సంగీతం నృత్యం చిత్రలేఖనం కంప్యూటర్ నైపుణ్యాలు అకాడమిక్ ఎన్రిచ్మెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ , గణితం, శారీరక అభివృద్ధి, యోగ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు వేసవి శిబిరాన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు వినియోగించుకోవాలని , ఈ అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావచ్చని శిక్షణ ఇచ్చే వారికి గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు 7661023766 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎస్ఎస్ డబ్ల్యుజేఏ నాయకులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 3:**
హైదరాబాద్లోని బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రమంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఎంప్లా యీస్ యూనియన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ ఆహ్వానం మేరకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఐఆర్ఎస్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్వర బ్రహ్మ ఇంటర్నేషనల్ మిమిక్రీ ఆర్టిస్ట్, సినీ ఆర్టిస్ట్ జె.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు కట్కూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్, కాదాసి స్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ శాలువా కప్పి సన్మానించారు.

## పారిశుద్ధ్య కార్మికులు నిరసన

**మెట్ పల్లి ప్రతినిధి, మే 3, ప్రజాజ్యోతి :**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు నిరసన చేపట్టడం జరిగింది.రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని జీతాలు లేక ఇల్లు గడవడం ఇబ్బంది ఉందని ఆవేదన చేయడం జరిగింది, వెంటనే జీతాలు చెల్లించాలని, విధులను బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు నిరసనగా పట్టణంలోని మార్కెట్ లో భిక్షాటన చేయడం జరిగింది.